ఆడబిడ్డలకు మేనమామ సీఎం కేసీఆర్

● ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



మరిపెడ: చెక్కుల పంపిణీ అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ: తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ మేనమామ అని ఎమ్మెలే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆడిటోరియంలో డోర్నకల్ నియోజక వర్గ స్థాయిలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి పథకం దేశంలో ఎక్కడ లేదన్నారు. నియోజక వర్గంలోని 351 మందికి చెక్కులు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, ఎంపీపీలు అరుణ, పద్మరవి, మున్సిపల్ చైర్మన్‌లు సింధూరరవికుమార్, వాంకుడోతు వీరన్న, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎండీ అయూబ్‌పాష, జెడ్పీటీసీ శారద పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే..

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయాల్లో శ్రీసీతారామచంద్రస్వామి, ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నవీన్, సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, సునీత, వ్యాపారవేత్త తవిసి వీరభద్రం, సుజాత దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మరిపెడ రూరల్: అర్హులైన దివ్యాంగులను గుర్తించి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని దివ్యాంగుల సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు బానోతు శివ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

కనీస వేతనం అందించాలి

చిన్నగూడూరు: పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించి పనికి తగిన కనీస వేతనం అందించాలని జిల్లా అధ్యక్షురాలు కె.రజని డిమాండ్ చేశారు. పశుమిత్రల యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను కలిసి న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ డైరెక్టర్

కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన ఎల్లబోయిన లింగమ్మ నియామకమైన సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎల్లంపేట సర్పంచ్ తాళ్లపల్లి శ్రీను, ఎంపీటీసీ రఘు పాల్గొన్నారు.

క్రీడలతో బంగారు భవిష్యత్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్ అర్బన్: క్రీడలతో బంగారు భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం స్పైసీ డే రెస్టారెంట్ వారు నిర్వహించిన తెలంగాణ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హాజరై క్రీడకారులను పరిచయం చేసుకొని, క్రికెట్ టోర్నమెంట్ టాస్ వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ. ఫరీద్, మార్కెట్ వైస్ చైర్మన్ రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, బీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షుడు యాళ్ల మురళీధర్ రెడ్డి, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పిల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులకు ప్రతి రోజు పౌష్టికాహారం అందించాలని ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ నిరజని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో సోమవారం విద్యార్థినులకు పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు అశోక్, ప్రిన్సిపాల్ సీహెచ్ మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూమి పూజ

కేసముద్రం: మండలంలోని పెనుగొండ గ్రామంలో ముత్యాలమ్మతల్లి దేవాలయం నిర్మాణానికి గాను సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రమేష్, ఎంపీటీసీ వెంకన్న పాల్గొన్నారు.

సన్మానం

మహబూబాబాద్ రూరల్: మానవులకు మంచి, చెడు, ధర్మ విచక్షణని మహాభారతం తెలియజేస్తుందని ప్రముఖ ప్రవచకులు బ్రహ్మశ్రీ కడిమెల్ల వరప్రసాద్ అన్నారు. మానుకోట శ్రీరామ ఆలయంలో జరుగుతున్న 65 శ్రీసీతారామ కల్యాణ వసంత నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి భక్తులకు ప్రవచనాన్ని అందించారు. అనంతరం వరప్రసాద్‌ను కమిటీ చైర్మన్ అనిల్ గుప్త, మున్సిపల్ చైర్మన్ రాంమ్మోహన్ రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావు సత్కరించారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కేసముద్రం: భద్రాద్రి కొత్తగూడెంలో ఏప్రిల్ 2, 3వ తేదీలలో జరగనున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర రెండో మహాసభల వాల్‌పోస్టర్లను సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్, రాజు, మదార్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి



మాట్లాడుతున్న మంద కుమార్

నెహ్రూసెంటర్: ఎస్సీ వర్గీకరణ కోసం త్వరలో జరుగనున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి ఆమోదించాలని ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సోమవారం ఓసీ క్లబ్‌లో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మార్చి 31న కలెక్టరేట్ ముట్టడి, ఏప్రిల్ 3వ తేదీన బీజేపీ రాష్ట్ర కార్యాలయ ముట్టడి, 4వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అబ్బూరి వినోద్‌రెడ్డి, నాయకులు వెంకన్న, ఎండి.పాష, శ్రీను, బాబు, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ అనర్హత వేటుపై నిరసన



మహబూబాబాద్: దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్: పీఎం మోదీ నిరంకుశ పాలనకు పరాకాష్టనే రాహుల్ గాంధీపై అనర్హత వేటు అని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ విభాగం వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన దీక్ష చేపట్టారు. కాగా ఆదీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.. అదాని, మోదీకి మధ్య ఉన్న బంధంను బట్టబయలు చేస్తారనే రాహుల్ గాంధీపై అనర్హత వేటు చేశారన్నారు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రజలను సన్నద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో నూనావత్ రాదా, డాక్టర్ భూక్య మురళీనాయక్, సత్యమ నోరమ్మ, ధస్రునాయక్, వీరన్న జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పోతురాజు రాజు, రాంరెడ్డి, ప్రసాద్, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కురవి: రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని గుడిసెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో వీరభద్రం, బాలగాని శ్రీనివాస్, మోహన్‌రావు, సుధాకర్ పాల్గొన్నారు.

రామచంద్రు ఆశయాలు కొనసాగిస్తాం..



స్థూపం ఆవిష్కరిస్తున్న నారాయణ

మహబూబాబాద్ రూరల్: సీపీఐ పార్టీ నేత అమర జీవి తండ రామచంద్రు ఆశయాలు కొనసాగిస్తామని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామంలో తండ రామచంద్రు స్మారక స్థూపం ఆవిష్కరణ సోమవారం నిర్వహించారు. నారాయణ హాజరై స్థూపం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారథి, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు జిల్లాల కార్యదర్శులు బిక్షపతి, రాజ్‌కుమార్, మల్లికార్జున్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథిరెడ్డి పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో రోగ నిరోధక శక్తి



మరిపెడ రూరల్: సర్పంచ్‌ని సన్మానిస్తున్న సీడీపీఓ శిరీష

మరిపెడ రూరల్: చిరుధాన్యాలతో రోగ నిరోధక శక్తి మెరుగు పడడంతోపాటు వివిధ రకాల వ్యాధులు ధరి చేరవని మరిపెడ ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష అన్నారు. మండలంలోని తానంచర్ల సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రం శిశు మాసోత్సవాలను సోమవారం జీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్‌ని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ దిగజర్ల శ్వేతముఖేష్, ఉపసర్పంచ్ దయ్యాల లింగస్వామి, కార్యదర్శి పాల్గొన్నారు.

కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామంలో మాసోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గర్భిణిలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోరెడ్డి రాంరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వహిదున్నీసాబేగం, కార్యదర్శులు నాగలక్ష్మీ, సుజీత్, స్కూల్ టీచర్ సరిత, ఏఎన్ఎం రాజకుమారి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: మండలంలోని కొమ్మనపెల్లి గ్రామంలో ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో పోషణ వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం యాకయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రావుల శోభ, అంగన్‌వాడీ టీచర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కురవి: ప్రతీ ఒక్కరు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుంద్రాతిమడుగు(విలేజి) గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, వైద్యులు అశోక్‌కుమార్, పూర్ణచందర్, కౌశల్, హెచ్ఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని కస్నాతండా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సోమవారం సర్పంచ్ బానోత్ రాంబాయి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బానోత్ శంకర్‌నాయక్(కోటి), పీహెచ్‌సీ వైద్యురాలు మాదవి, కార్యదర్శి రజిత పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో కేంద్రం నిర్లక్ష్యం



కేసముద్రం: ప్రజాపోరు యాత్రలో మాట్లాడుతున్న తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

కేసముద్రం/నెల్లికుదురు/దంతాలపల్లి/తొర్రూరు: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిధులను కేటాయించకుండా, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ తలపెట్టిన ప్రజా పోరుయాత్ర సోమవారం కేసముద్రం, నెల్లికుదురు, దంతాపల్లి, తొర్రూరు చేరుకుంది. ఈసందర్భంగా ఆయా మండలాల్లో ఆయన మాట్లాడారు. తెలంగాణ విభజన హామీలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలను విస్మరించిందను. అమరుల త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ గడ్డమీద మతతత్వ బీజేపీ ఆగడాలు సాగనివ్వబోమని తెలిపారు. ప్రభుత్వ భూములను ధారాదత్తం చేయడంలో రాజకీయ నాయకులకు రెవెన్యూ అధికారులు తొత్తులుగా మారడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, భిక్షపతి, మల్లికార్జునరావు, బాష్మియా, పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్‌సారథి, పెరుగు కుమార్, మండల కార్యదర్శి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో పంచాయతీల అభివృద్ధి



పెద్దవంగర: అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు, జీపీ కార్యదర్శులు

పెద్దవంగర: సమష్టి కృషితోనే గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి అన్నారు. మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో సోమవారం మండల పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలను ఎంపీడీఓ వేణు గోపాల్ రెడ్డి సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ బాబు, మండల ప్రత్యేక అధికారి ఖుర్షీద్, ఎంపీఓ సత్యనారాయణ, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: మండలంలోని 11 పంచాయతీలకు సోమవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, ఎంపీడీఓ సింగారపు కుమార్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ కలిసి సర్పంచులు, కార్యదర్శులకు పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టె శ్యాం సుందర్‌రెడ్డి, డీఎల్‌పీఓ షర్ఫుద్దీన్, ఎంపీఓ గౌస్ పాల్గొన్నారు.



తొర్రూరులో..

అంకిత భావంతో పని చేస్తున్నారు..

● ములుగు ఎమ్మెల్యే సీతక్క



కార్యదర్శులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

కొత్తగూడ: గ్రామ పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఆమె మాట్లాడారు. గ్రామ పంచాయతీల నిధులను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నా.. అంకిత భావంతో పని చేస్తున్నారని వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఆదివాసీ లిబరేషన్ టైగర్స్ వ్యవస్థాపకుడు కుంజ రాము వర్ధంతిని పురస్కరించుకొని స్మారక స్థూపం వద్ద సీతక్క నివాళులర్పించారు.

సంక్షిప్త సమాచారం

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



కొత్తగూడ: మండలంలోని వేలుబెల్లి గ్రామంలో సోమవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మిసురెందర్, ఎంపీటీసీ సంతోషారాణివెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

శంకుస్థాపన

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. స్థానిక గాంధీ సెంటర్‌లో డ్రెయినేజీపై రూ.99వేల నిధులతో సిమెంట్ స్లాబ్ కవర్ల నిర్మాణ పనులకు సోమవారం చైర్మన్ వీరన్న శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, డీఈ భీమానాయక్, ఏఈ హార్థిక, నాయకులు యశోధర్‌జైన్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని మాధవాపురం గ్రామంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక గుండెపూడి కమిటీ వారి ఆధ్వర్యంలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు, సభ్యులు కుమార్, ఉమేష్, అంజి పాల్గొన్నారు.

ఆలయానికి వెండి బహూకరణ

గార్ల: మండలంలోని మర్రిగూడెం వేంకటేశ్వరస్వామికి రూ.70వేల విలువ గల కేజీ వెండిని చందా ప్రతాప్ సరోజన దంపతులు సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ అమర్‌చంద్‌కు అందజేశారు. కార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, రావూరి వెంకట్రామయ్య, పుల్లఖండం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

మరిపెడ రూరల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. మరిపెడ మండలం స్టేజితండా గ్రామ పంచాయతీ పరిధిలోని కుడియాతండలో నూతనంగా నిర్మించి ఆలయంలో శ్రీసీతారామ చంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవానికి రవిచంద్ర సోమవారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ బీమానాయక్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

గార్ల: మండలంలోని బుద్ధారం, పుల్లూరు పంచాయతీల గుండా వెళ్తున్న సీతరామ ప్రాజెక్ట్ కాల్వ కింద భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని భూనిర్వాసితులు సోమవారం అడిషనల్ కలెక్టర్ అభిలాషా అభినవ్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులు వెంకటేశ్వర్లు, మోహన్, తేజ్యా, శంకర్, రాజు, రాంప్రసాద్, తదితరులు ఉన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

కురవి: మండలంలోని రాజోలు జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన రాజగొల్ల సత్యనారాయణ పరీక్ష సామగ్రిని సోమవారం ఆత్మ చైర్మన్ తోటలాలయ్య పంపిణీ చేశారు. సర్పంచ్ షేక్ మస్తాన్, ఉప సర్పంచ్ విష్ణు, కమిటీ చైర్మన్ సైదులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాయిదత్తా ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో సోమవారం పరీక్ష ప్యాడ్లు వితరణ చేశారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతి

గూడూరు: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాల్సాని వెంకటేశ్వర్లు (76) ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం పీఆర్టీయూ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, సంకా భద్రినారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

కేసు నమోదు

గార్ల: మండలంలోని బాలాజీతండాలో కాపుసారా కాచి విక్రయిస్తున్న భూక్యా వీరుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న సోమవారం తెలిపారు. దాడుల్లో 15 లీటర్ల కాపుసారా, బెల్లం పానకం లభ్యమైనట్లు ఎస్సై పేర్కొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

డోర్నకల్: స్థానిక సుభాష్‌వీధిలో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. బోరింగ్ మెకానిక్ ఎస్.వెంకటేశ్వర్లు ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంటలు చెలరేగాయి. చుట్టు ప్రక్కల వారు మంటలను ఆర్పారు. ఇంట్లో విలువైన వస్తువులు కాలిపోయాయి. మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కమిషనర్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు అగ్నిప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించారు.

రూ.50వేల పరిహారం చెల్లించాలి

దంతాలపల్లి: మండలంలో ఇటీవల కురిసిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించడంలో మండల వ్యవసాయ అధికారి జాడ ఎక్కడని సీపీఐఎం మానుకోట జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన రూ.10వేలు కాకుండా రూ.50వేల నష్ట పరిహారం అందించాలన్నారు. మండల కార్యదర్శి శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ

నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శ్రీరామ్ ఆటో మాల్ వారు సర్పంచ్ నల్లాని నవీన్‌రావు ఆధ్వర్యంలో విద్యుత్ మినరల్ వాటర్ కూలర్‌ను సోమవారం బహూకరించారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం గంగాధర్, రైతు గ్రామ కోఆర్డినేటర్ దేశబోయిన శ్రీశైలం పాల్గొన్నారు.

భయం లేకుండా పరీక్షలు రాయాలి

దంతాలపల్లి: 10 వతరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాసినప్పుడే విజయం సాధిస్తారని మండల విద్యాశాఖ అధికారి రాము అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో పది విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఎం శ్రీనువాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

కురవి: మండలంలోని గుంద్రాతిమడుగు(విలేజి)లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,58,234 వచ్చినట్లు కురవి వీరభద్రస్వామి ఆలయ ఈఓ సత్యనారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ హరిప్రసాద్, పూజారి రంగాభట్టార్, పాల్గొన్నారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,17,000 వచ్చినట్లు ఈఓ వేణుగోపాల్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే తలనీలాల వేలం రూ.3.55 లక్షలకు దాచేపల్లికి చెందిన దాసరి నాగయ్య, కొబ్బరి కాయల వేలం రూ.3.25 లక్షలకు నర్సింహుల పేటకు చెందిన ఇమ్మడి నాగేశ్వర్‌రావుకు వచ్చినట్లు తెలిపాడు.

చెట్టును తొలగించేదెప్పుడు?



బయ్యారం: ఇటీవల వచ్చిన భారీ గాలివానకు రహదారిపై పడిన చెట్టును తొలగించటంలో ఆర్అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని పాకాల–ఇల్లందు రహదారిపై మిర్యాలపెంట సమీపంలో రహదారికి అడ్డంగా చెట్టు పడింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రహదారిపై అడ్డంగా ఉన్న చెట్టును తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

డ్యాన్స్‌లో చిన్నారి ప్రతిభ

దంతాలపల్లి: జిల్లాకేంద్రంలో వీఆర్ ఎస్ గార్డెన్ లో సాయి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీల్లో మండల కేంద్రంలోని దాట్ల గ్రామనికి చెందిన సేయింట్ మేరీ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న విరాట్ తృతీయ బహుమతి సాధించాడు.

క్లుప్తంగా

జోనల్ చైర్మన్‌గా సుధాకర్



డోర్నకల్: లయన్స్ క్లబ్ ఐదో రీజన్, మూడో జోన్‌కు జోనల్ చైర్మన్‌గా డోర్నకల్‌కు చెందిన విత్తనాల సుధాకర్ నియమితులయ్యారు. జనగామలో జరిగిన లయన్స్‌క్లబ్ జిల్లా కాన్ఫరెన్స్‌లో సుధాకర్‌ను 2023–24 సంవత్సరానికి జోనల్ చైర్మన్‌గా నియమిస్తున్నట్లు డిస్ట్రిక్ గవర్నర్ ఎస్.వెంకటేశ్వర్‌రావు ప్రకటించారు.

ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన క్రాంతికిరణ్



నెల్లికుదురు: మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న కె.క్రాంతికిరణ్ బదిలీల్లో భాగంగా నెల్లికుదురు ఎస్సైగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా ఈనెల 9న బాధ్యతలు చేపట్టిన రాణాప్రతాప్ రెండు వారాలకే గూడూరు మండలానికి బదిలీపై వెళ్లారు.

గుడిసెల తొలగింపు

మహబూబాబాద్: కురవి రోడ్డులోని 255 సర్వే నంబర్‌లో సుమారు నాలుగు ఎకరాల భూమిలో పేదలు గుడిసెలు వేయగా సోమవారం మళ్లీ రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తొలగించారు. ఈసందర్భంగా తహసీల్దార్ నాగభవాణి మాట్లాడుతూ.. దళారుల మాటలు నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. నలుగురు నాయకులపై కేసు పెట్టగా వారిపై ఎఫ్ఐఆర్ కూడా అయిందన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

గంగారం: మండలంలోని తిరుమలగండి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), మల్యాల వారి ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా కేవీకే, మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఆవు, గేదె, పేడ, వర్మి కంపోస్టు, వేప పిండి వంటి పదార్థాలను వాడి పంటలు పండించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఉదయ్, ఉద్యానవన శాస్త్రవేత్త రాంబాబు, ఏఈఓ మునిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు మూడు నెలల పెండింగ్ బిల్లులను చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన నిర్వహించి ఎంఈఓ కార్యాలయ సిబ్బంది గణేష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రుజన్య, మండల కార్యదర్శులు రాణి, యాకమ్మ, రాధిక, సరిత, చంద్రకళ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

తొర్రూరు రూరల్: కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకే ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. సోమవారం మండలంలోని గుర్తూరు, చింతలపెల్లి, కొమ్మనపెల్లి, హెచ్చు తండ, సోమారపుకుంట తండాల్లో సన్నాహక సమావేశాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌రావు, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజులు తగ్గించాలి

మహబూబాబాద్ అర్బన్: పెంచిన డిగ్రీ, పీజీల పరీక్ష ఫీజులను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోత్ సూర్యప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోత్ సూర్యప్రకాష్ మాట్లాడారు. పరీక్ష ఫీజులు పెంచడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాద్రి, రాకేష్, ప్రవీణ్, వినోద్, మమత, తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు ఎస్సారెస్పీ నీటిని మళ్లించాలి

గార్ల: మండలంలోని మద్దివంచ పంచాయతీలో గల ఊరచెరువు, మొద్దులకుంట చెరువులకు శ్రీరాంసాగర్ కాల్వ తవ్వించి నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు సోమవారం సర్పంచ్ కుసిని బాబురావు వినతిపత్రం అందజేశారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో ఈ చెరువుల కింద వరిపంట సాగు చేసిన చివరి ఆయకట్టు రైతులకు నీళ్లు అందక ప్రతీఏటా పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వార్డుసభ్యుడు గౌని మల్లేశం ఉన్నారు.

శాంతిహోమం

గార్ల: గార్ల మండలం మర్రిగూడెం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం 41 కలశాలతో మండలాభిషేకం, శాంతిహోమం కార్యక్రమంను వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఘనంగా నిర్వహించారు.